# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com **ఎడిటర్:బైస దేవదాస్:** సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

**హైదరాబాద్ గురువారం 14-9-2023** RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 **ఎడిటర్: బైస దేవదాస్:** సెల్:9000065433 **సంపుటి :30 సంచిక:36 పేజీలు:6 వెల: రూ.1/-**


**నమ్మలేని నిజాలు**

హారిత వనం
బతుకు బతికించు
పచ్చని తల్లి

రాత్రి పాఠాలు
నడుస్తున్న చరిత్ర
కాంతి విప్లవం

చంద్రమండలం
విక్రం పాదాల కింద
దేశ ధీ శక్తి.

ఇభాల దాడి
అల్పప్రాణులు బలి
లోకం పోకడ

తడిద గుబ్బం
పులితోలు కప్పుకుంది
గుబ్బం పరారు



- రేడియమ్
సెల్: 9291527757

**శ్రీనిజాలు**

పేరు మార్పు ఎంత సేపు
తెలుపు మీద నలుపు గీత !
పెరుగు తున్న దేశంలో
మారు తుంద పేద రాత ?

ధవళ కాంతు లీను తున్న
వెండి లాగ ఇండియా !
భారతెంత మంచిదైన
వద్దాందాం రండయా !



- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

## హుజురాబాద్ రూపురేఖలను తీర్చిదిద్దుతా.. పాడి కౌశిక్ రెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్ 13: హుజురాబాద్ రూపురేఖలను తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రూ.10 కోట్లతో మినీ స్టేడియం నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం కరీంనగర్ రోడ్డులో రూ.25 లక్షలతో (స్టాం వాటర్ డ్రైన్) మురికి కాలువల నిర్మాణానికి, సైదాపూర్ రోడ్డు నుండి వాటర్ ట్యాంక్ లకు వెళ్ళు మార్గంలో రూ.50 లక్షలతో ఊఆఖఇ పైప్ లైన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ? ప్రజలు ఆశీర్వదించి ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని, వచ్చే ఐదేళ్లలో హుజురాబాద్ రూపు రేఖలను తీర్చిదిద్ది చూపిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో ఈ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆదరించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి సిరిసిల్ల, సిద్దిపేట్, కరీంనగర్ తరహాలో తీర్చిదిద్ది చూపిస్తానన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, హుజురాబాద్ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు ప్రజలు, వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 15న మెడికల్ కళాశాల ప్రారంభం.. ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



హైదరాబాద్, సెప్టెంబర్ 13:వైద్య కళాశాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 15న వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి చే వైద్య కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా కళాశాల పరిసర పరిసరాలను, సమావేశం నిర్వహించే ప్రాంతాలను వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా వేదిక ఏర్పాటుతోపాటు ఫర్నిచర్, త్రాగునీరు సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల పరిసర ప్రాంతాల్లో వీధిలైట్లు వీధి దీపాలను అమర్చాలని సూచించారు. కళాశాలకు మిషన్ భగీరథ నీటిని అందించేలా అలాగే నీటి సౌకర్యానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఉండే వసతి గృహాల్లో విద్యుత్తు, బాత్రూంలు, టాయిలెట్స్, త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు ఉండేలా సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల తాగునీరు అవసరాల కోసం ఆర్ఓ ప్లాంటేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ పర్యటనలో కలెక్టర్ తో పాటు వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మమాలిని, డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్ కుమార్, డీఎస్సీడివో మల్లేశం, టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చలపతిరావు, డిఇ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**నేటి కందం– నేటికి అందం**

కం॥ అందము లూనే నలరించెడి
మందాకిని తరళ ఉప్రజల మనములదోచనక
సుందరమగు "హిందీ" మన
మందరమును నేర్వవలయు నానందముతోన్॥



( సెప్టెంబర్ 14 హిందీ దినోత్సవం
Sep 14 Hindi Day...)

-రాధశ్రీ
సెల్:9494481210

# కేసీఆర్ నిఖార్సయిన హిందువు

## సీఎంకు దైవభక్తి మూలంగా సుభిక్షంగా రాష్ట్రం : మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట, సెప్టెంబర్ 13: బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నిఖార్సయిన హిందువు.. ఆయనకున్న దైవభక్తి మూలంగా రాష్ట్రం సుభిక్షంగా ఉందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని మంత్రి హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ.40 లక్షల నిధులతో ఆలయ పునరుద్ధరణ పనులకు మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ నిఖార్సయిన హిందువు కాబట్టే రాష్ట్రంలోని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రూ.1200 కోట్లతో యాదాద్రి టెంపుల్‌ను అభివృద్ధి చేశారు. రూ. 600 కోట్లతో కొండగట్టు అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అర్చకులకు జీతాలు, ఆలయాల అభివృద్ధి కొరకు చర్యలు తీసుకుంటున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే అని స్పష్టం చేశారు.

10 000 దేవాలయాల్లో దూపాదీప నైవేద్యం కొరకు రూ.6000 వేలను రూ.10, 000కు పెంచి ఇస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. పోట్లపల్లి గ్రామంలో 140 దేవాలయాలు ఉన్నాయని, అలాంటి గ్రామంలో రూ.40 లక్షలతో రామాలయ పునరుద్ధరణ పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. శివాలయ గాలి గోపురం నిర్మాణానికి రూ.50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తానని తెలిపారు. కేసీఆర్ హయాంలో గత 9 సంవత్సరాల నుంచి గుంట కూడా ఎండకుండా పంటలు పండుతున్నాయని చెప్పారు. ఒకనాడు తిండి గింజలకు తిప్పలు పడ్డ మనం.. ఇవాళ రెండు పంటలు పండిస్తూ దేశానికే అన్నం పెట్టె అన్నపూర్ణగా ఎదిగాం. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక గౌరవెల్లి ప్రాజెక్ట్ కట్టి నీళ్లు తెచ్చింది కేసీఆర్ అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, స్థానిక శాసనసభ్యులు ఒడితెల సతీష్ కుమార్, జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



హైదరాబాద్, సెప్టెంబర్ 13:బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది.

తాజాగా జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాపాక రమేష్ ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బుధవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో హైదరాబాద్ మంత్రుల నివాసంలో చేరారు.

వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి అధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ బస్వా సావిత్రి, జడ్పీటీసీ పల్ల భార్గవి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ గౌడ్, దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, నియోజవర్గ యూత్ అధ్యక్షుడు గద్దం రాజు, గ్రామ ఇన్‌చార్జి జోగు సోమనరసయ్య, మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, గ్రామ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, ఉప సర్పంచ్ కొండ చిన్న బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఇదే సమయంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గారావుల కృష్ణను ఎన్నుకున్నారు.

## కందుకూరి శ్రీరాములుకు కాళోజీ పురస్కారం



సభలో ప్రసంగిస్తున్న డా॥ నందిని సిధారెడ్డి. ● సభలో పాల్గొన్న అతిథులు..

తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్ శాఖ ఏటా అందిస్తున్న కాళోజీ పురస్కారాన్ని ప్రముఖ కవి, రచయిత కందుకూరి శ్రీరాములుకు ప్రదానం చేశారు. ఆదివారం కరీంనగర్‌లోని ఫిలింక్లబ్‌లో డా॥నందిని సిధారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో కరీంనగర్ శాఖ అధ్యక్షులు కొత్త అనిల్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥.వి. శంకర్, కోశాధికారి దాస్యం సేనాధిపతి, డా॥గండ్ర లక్ష్మణరావు, ఎ. గజేందర్‌రెడ్డి, అనంతాచారి, జి. మాధవ్, డా॥ కల్వకుంట్ల రామకృష్ణ, వేణుశ్రీ సుదర్శనం, బొమ్మకంటి కిషన్, డా॥నలిమెల భాస్కర్, డా॥ బి.వి.యన్.స్వామి, బూర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భీమ్ గల్ కస్తూర్బా పాఠశాలలో సందర్శించిన మంత్రి ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్, సెప్టెంబర్ 13:నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల భీమ్ గల్ కస్తూరిబా పాఠశాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సందర్శించారు. ఈ పాఠశాలలో ఆహారం కలుషితం కావడంతో పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినులు పలువురు అస్వస్థతకు గురయ్యారు.

వారికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. వారు ప్రస్తుతం నిజామాబాద్ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి మెరుగా ఉందని, తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆసుపత్రి వర్గాలు తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో సరైన వసతులు లేవని పాఠశాల సమీపంలో దుర్గంధం వ్యాప్తి చెందుతుందని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### పాఠశాలను సందర్శించిన మంత్రి

కస్తూర్బా పాఠశాలను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## సునందామృతం

### ఖల మైత్రీ న్యాయము

ఖలుడు అంటే నీచుడు, దుష్టుడు అనే అర్థాలు ఉన్నాయి.

మైత్రీ అంటే స్నేహం,నెయ్యము,చెలిమి, దోస్తానా అనే అర్థాలు ఉన్నాయి

ఖల మైత్రీ అంటే దుష్టుడితో స్నేహం ఎప్పటికైనా అపాయకరమే అని అర్థంలో ఈ ఖల మైత్రీ న్యాయమును ఉదాహరణగా చెబుతూ ఉంటారు.

దుష్టుడి గురించి సుమతీ శతక కర్త ఓ చక్కని పద్యం రాశారు.

తల నుండు విషము ఫణికిని/వెలయంగా తోక నుండు వృశ్చికమునకున్/తల తోక యనక యుండును ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!

పాముకు కేవలం తలలో మాత్రమే విషం ఉంటుంది. తేలుకు తోకలో ఉంటుంది.కానీ దుష్టుడైన వ్యక్తికీ నిలువెల్ల అంటే మనసు,శరీరాల మొత్తంలో విషమే ఉంటుందని .దుర్మార్గుడైన వ్యక్తి చాలా ప్రమాదకారి అని ఈ పద్యం చెబుతుంది.

ఇంకా పెద్దలు దుష్టులతో స్నేహం " పడగ నీడ లాంటిది అని కూడా అంటారు. ×

నీడ కదా! అనుకుని తలదాచుకుంటే అదెప్పుడు కాటు వేస్తుందో తెలియదు. దుష్టుల స్నేహం కూడా అంతే.

వీళ్ళతో స్నేహాన్ని పూర్వాహ్ణ ఛ్ఛాయతో కూడా పోల్చవచ్చు.

పూర్వాహ్ణం అంటే మధ్యాహ్నానికి ముందు సమయం ఛాయ అంటే నీడ. మొదట్లో అనగా ఉదయం నీడ పొడవుగా ఉండి మధ్యాహ్నానికి పూర్తిగా తగ్గిపోతుంది.

అంటే మాయ మాటలతో ఎంతో గొప్ప స్నేహంలా భ్రమింపజేస్తాడు దుష్టుడు. రాన్రానూ అతడెలాంటి వాడో అర్థం అవుతుంది.

అందుకే పెద్దలు "మంచి స్నేహం పదిచ్చి కొనుక్కోవాలి." "చెడు స్నేహాన్ని వంద ఇచ్చి వదిలించుకోవాలి" అంటారు.

ఖల మైత్రీ కలలో కూడా చేయకూడదని ,ఈ న్యాయము ద్వారా తెలుసుకోవచ్చు.



-పురిమళ్ల సునంద
9441815722

## సింగరాజ పల్లి కురుమ సంఘం సామాజిక భవనానికి రూ.10 లక్షలు మంజూరు

హైదరాబాద్, సెప్టెంబర్ 13: జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లిలో నిర్మించ తలపెట్టిన కురుమ సామాజిక భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. హైదరాబాద్‌లో మంత్రి క్యాంపు కార్యాలయంలో కురుమ సంఘం నాయకులు మంత్రిని కలిశారు.

ఈ సందర్భంగా వారు యాదవ సంఘానికి గొర్రెల యూనిట్ల రెండో విడత పంపిణీ, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ వెంటనే వారికి పది లక్షలు మంజూరు చేయడమే కాక త్వరలోనే గొర్రెల యూనిట్లను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగరాజు పల్లి కురుమ సంఘం నాయకులు, కురుమలు పాల్గొన్నారు.

## భారతీయ కళలు, సంస్కృతిని గౌరవించాలి



భారతీయ కళలు, సంస్కృతిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. సోమవారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో ప్రముఖ సాంస్కృతిక, సేవా సంస్థ అర్పిత 22వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. సంస్థలు స్థాపించడం చాలా తేలికని, విలువలతో కూడిన కార్యక్రమాలను కొనసాగించడమే గొప్ప విషయమని తెలిపారు. గడచిన 22 ఏళ్లుగా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను చేపడుతున్న అర్పిత నిర్వాహకుడు డాక్టర్ గణమల్ల విజయ్‌కుమార్ అభినందనీయుడ న్నారు. బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళలకు, కళాకారులకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన లబ్ధ ప్రతిష్టులకు అర్పిత ఆత్మీయ పురస్కారాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం, ప్రముఖ సంఖ్యా శాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ, నవలా రచయిత డాక్టర్ కేవీ కృష్ణకుమారి, ప్రముఖ చిత్ర దర్శకులు నర్రా శివనాగు పాల్గొన్నారు.



ఆదివారం గుంటూరులో బషీర్ గర్తపురి గారి "ఛేళ్"(అబాబీలు) పుస్తకావిష్కరణలో ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి కరిముల్లా అధ్యక్షత వహించగా జనసాహితి దివికుమార్, నవ్యాంధ్ర రచయితల సంఘం కలిమిశ్రీ అతిథులుగా నబీ కరీం ఖాన్, జాహెద్, రసూల్ ఖాన్, అబ్దుల్ హకీమ్, గుల్ఫాం ఖాదర్ బాషా,అనిల్ కుమార్, సుభాని వక్తలుగా పాల్గొన్నారు.




మందారం సాహిత్య సమాఖ్య
నిజామాబాద్

**కథల పోటీ**

**కీ॥శే॥దారం శ్రీధర్ రావు స్మారక జాతీయ స్థాయి కథల పోటీ 2023**
సాహిత్య, సామాజిక కార్యక్రమాల్లో భాగంగా 2023లో నిర్వహిస్తున్న(కేవలం తెలుగు భాషలోమాత్రమే)కథలను ఆహ్వానిస్తున్నాం.

**నియమ నిబంధనలు**

1. కథలు తెలుగు సంస్కృతికి సంబంధమైనవై ఉంటు నైతిక విలువలతో బాటు సమాజానికి సందేశమిచ్చేవై ఉండాలి.
2. కథ నిడివి చేతి రాతలో ఏ4 సైజు పేపర్లలో 5 పుటలు,అదే డి.టి.పి అయితే ఏ4 సైజు పేపర్లలో 4 పుటలు(పేజీకి ఒక వైపు మాత్రమే) రాయాలి.
3. హామీ పత్రం తప్పని సరి. తాను రాసిన కథ తన స్వీయ రచనలు అని, మరే భాష నుండి తర్జుమా గాని,సేకరణ గాని చేయ లేదని, ఈ కథ ఇంతవరకు ఏ పత్రికలో గాని,మరే ఇతర ప్రింట్ మీడియాలో గాని, రాలేదని, తెలుపుతూ ప్రస్తుతం మొదటి సారి మాత్రమే పంపుతున్నానని, ఒక ప్రత్యేక కాగితంపై రాసి సంతకం చేయవలయును.
4. కథ రాసిన ప్రతులపై శీర్షిక పేరు తప్ప మరింకేమీ రాయకూడదు.
5. న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసిన మూడు(3) కథల్లో
**మొదటి బహుమతికి 4 వేల రూపాయలు,**
**రెండో బహుమతికి మూడు3 వేల రూపాయలు,**
**మూడో బహుమతికి 2 వేల రూపాయల చొప్పున,**
**అలాగే 5 గురికి ప్రోత్సాహక బహుమతులు:**
ఒక్కొక్కరికి 5వందల రూపాయల చొప్పున బహుకరించి, సన్మానించ బడును. అలాగే పోటీకి ఎంట్రీ పంపిన రచయిత లందరూ సన్మానాన్ని అందుకుంటారు.
6. కథలు కేవలం తపాళ(పోస్టు)ద్వారా లేదా స్వయంగా మాత్రమే స్వీకరించ బడును.
7. కథలు చేర వలసిన ఆఖరు **తేది:10.10.2023.**
ఆ తర్వాత వచ్చే వాటిని పరిశీలించబడవు.

**కథలు పంప వలసిన చిరునామా:**
కన్వీనర్:**దారం గంగాధర్,** ప్రశాంత నిలయం, 5.11.12,
ఎల్లమ్మ గుట్ట వీధి, సోనీ ఫంక్షన్ హాల్ రోడ్డు,
నిజామాబాదు -503001.తెలంగాణ రాష్ట్రం.
సెల్:98483 84777,98484 84777,984 86777.

